

## ప్రజా ఆశీర్వాదమే నా బలం

### 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** ప్రజా ఆశీర్వాదమే తన బలమని చేవెళ్ల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. ఇటీవల జరిగిన చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన మద్దెల శ్రీనివాస్ 14వ వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వార్డు పరిధిలోని ఇంటింటికి వెళ్లి ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు స్వీట్లు పంచుతూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మీ ఇంట్లో పెద్ద కొడుకుల ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారం, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 24వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని, వార్డు ప్రజలను కంటికి రెప్పల చూసుకుంటానని అన్నారు. ప్రజా సేవకు అధికారం తోడైతే ప్రజల కుమారి ఎంత సేవ చేయవచ్చనే తన సంకల్పం నెరవేరింది సంతోషం వ్యక్తం చేశారు.



## మాసాని గూడలో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి పనులను గ్రామస్తులు సద్వినియోగ పరుచుకోవాలని మాసాని గూడ గ్రామ సర్పంచ్ బద్రి అర్చన ప్రభు గౌడ్ కోరారు. బుధవారం రోజు ఉప సర్పంచ్ పట్లోళ్ల భూలక్ష్మమ్మ, గ్రామ వార్డు మెంబర్లతో కలిసి ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ అర్చన ప్రభు గౌడ్. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు 100 రోజుల పని దినాలను పూర్తి చేసుకోవాలని సర్పంచ్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉప్పల్వాయిలో వైద్య శిబిరం

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** హైదరాబాదులోని జీడిమెట్ల, సూరారం మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ దవాఖాన వారి సౌజన్యంతో మండలంలోని ఉప్పల్వాయి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, దాదాపు 200 మంది పైగా రోగులను పరీక్షించి అందులో కొంతమందికి మెరుగైన వైద్యం శాస్త్ర చికిత్స నిమిత్తం మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రావాలని క్యాంపు ఇన్చార్జ్ వెంకట్ తెలిపారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివారాణి రాజేందర్, సెక్రెటరీ స్వర్ణలత, డాక్టర్ విరాట్, డాక్టర్ మిథున్, డాక్టర్ నిషిగంధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రామారెడ్డి ప్రభుత్వ దవాఖానను ఆకస్మాత్తుగా తనికి చేసిన డిఎంహెచ్ఓ

**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండల కేంద్రంలో గల ప్రభుత్వ దవాఖానను ఆకస్మాత్తుగా తనికి చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ విద్యా మేడం, దవాఖాన యొక్క రికార్డ్స్, స్టోర్ రూమ్ , లేబర్ రూమ్, ల్యాబ్ రూమ్ , లను పరిశీలించడం జరిగింది, అనంతరం ప్రభుత్వ దవాఖాన వచ్చిన ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఎలాంటి అసౌకార్యం లేకుండా ఎప్పటికీ అప్పుడు చూసుకుంటూ ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సురేష్ గారికి చూచించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రామ్ రెడ్డి ,ఎపిడమలజిస్ట్ డాక్టర్ మౌనిక, డిపీ ఎం ఓ పద్మజ , ఎచ్ ఈ భీమ్, సూపర్ వైసార్ జానకమ్మ, ఫార్మసిస్ట్ రాజు, స్టాఫ్ నర్స్ రేణుకా, వైద్య సిబ్బంది పాగొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఎజెండా

### పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయు ఎజెండా అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా విధులు నిర్వహిస్తున్న ఈర్ల కృష్ణను పీఆర్టీయు జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎ లను వెంటనే విడుదల చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను రద్దు చేయాలని, పిఆర్సి ను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఈర్ల కృష్ణను పలువురు ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు మండల అధ్యక్షులు శీలం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం.సతీష్, రాష్ట్ర బాధ్యులు సాదే వెంకన్న, సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, శోభన్ బాబు, సర్వర్ మియా, ఉపాధ్యాయులు నరేష్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





# హలీం భట్టీలు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉండాలి

### కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**ఉప్పల్, రాజముద్ర న్యూస్:** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హలీం తయారీ కేంద్రాల నిర్వహణపై మల్కాజిగిరి నగరపాలక సంస్థ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయ సమావేశ మందిరంలో హలీం తయారీ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రతా కారణాల దృష్ట్యా హలీం తయారు చేసే భట్టీలు ఖచ్చితంగా కింద అంతస్తులోనే ఉండాలని, పై అంతస్తు ల్లో నిర్వహించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. హలీం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భట్టీల వద్ద ఉష్ణోగ్రత వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆమోదించిన వధశాలల నుండి మాత్రమే మాంసాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. హలీం విక్రయ కేంద్రాల వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించి, రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం), వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్, డిప్యూటీ కమిషనర్లు, హలీం భట్టి నిర్వాహకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### మల్కాజ్గిరి నగర కమిషనర్ టి వినయ్ కృష్ణారెడ్డి

- పారిశుద్ధ్యంపై అధికారులకు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కీలక ఆదేశాలు



**మల్కాజిగిరి, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణపై కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం), జాయింట్ కమిషనర్ (ఆరోగ్యం), డిప్యూటీ కమిషనర్లతో జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి ఆదేశాలను వివరించారు. అధికారులందరూ ప్రతిరోజూ ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. తాను కూడా ప్రతిరోజూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తానని, విధుల్లో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నగరంలో చెత్త కుప్పలు (జివిపి) లేకుండా చూడాలని, రాంకీ సంస్థ వారు వాటిని సక్రమంగా తొలగిస్తున్నారా లేదా అనేది నిరంతరం గమనించాలని సూచించారు. ప్రతిరోజూ విధులకు హాజరయ్యే పారిశుద్ధ్య వాహనాల సంఖ్యను తనిఖీ చేయాలని, ఏవైనా వాహనాలు రాకపోతే అందుకు గల కారణాలను తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తారని తెలిపిన నేపథ్యంలో, అధికారులు, సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య పనులను సవ్యంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యం), జాయింట్ కమిషనర్ (ఆరోగ్యం), డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో జక్కేపల్లి పోస్టాఫీస్ ఉత్తమమైనది

- సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ వీరభద్ర స్వామి
- రమాదేవికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** కూసుమంచి మండలంలోని జక్కేపల్లి పోస్టాఫీస్ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమమైన పోస్టాఫీస్‌గా ఎంపికై ఖమ్మం జిల్లాకే గర్వకారణంగా నిలిచిందని ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ వీరభద్ర స్వామి అన్నారు. మరమ్మతుల అనంతరం పునర్నిర్మాణం చేసిన పోస్టాఫీస్ ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ లో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సేవలు, సుకన్య సమృద్ధితూ పాటుగా 50 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విష్ణువర్ధన్ రాజు అనే వ్యక్తి పోస్టాఫీస్ లో 550 రూపాయల్ని చెల్లించి ప్రమాద జీవిత భీమా పాలసీని పొందాడని ఇటీవల ఆయన రహదారి ప్రమాదంలో మరణించడంతో నామినీ రమాదేవికి మంజూరైన 10 లక్షల రూపాయల చెక్కును ఐపీబీ మేనేజర్ రాజేష్, పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని పోస్టాఫీస్ లో తప్పనిసరిగా ఆరోగ్య, జీవిత ప్రమాద భీమా చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా పోస్టాఫీస్ భవనం ఆధునీకరణకు సహకరించిన సర్పంచ్ లు నలబోలు చంద్రారెడ్డి, లక్ష్మయ్యను అభినందించారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీల్ పెరుగు నాగేశ్వరరావు, లక్ష్మణ్, పోస్ట్ మాస్టర్ కుర్రి సోమేశ్, ఉపసర్పంచ్ లు కోటయ్య, నాగరాణి, మాజీ పోస్ట్ మాస్టర్ రామిని కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ తొలగింపు చేయాలి

### కమిషనర్ మున్వర్ అలీ కౌన్సిలర్ శ్రీనాథ్ రెడ్డి వినతి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** 32 వ డివిజన్లోని స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు పెద్ద తండాలోని 26వ డివిజన్ గల ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ మున్వర్ అలీ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుట్టలు గుట్టలుగా పారబోస్తున్న చెత్త, వ్యర్థాలతో చెరువు కలుషితమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో 31, 32 డివిజన్లతోపాటు మంచినీటి రక్షిత పథకం ద్వారా నీరందుతున్న ప్రాంతాలు కలుషిత నీటిని తాగాల్సి వస్తుందన్నారు. అలాగే చెత్త వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లడంతో పాటుగా, కాల్చడం ద్వారా వచ్చే పొగ గాలిలోకి వెళ్లి వాయు కాలుష్యము ఏర్పడుతుందని వెల్లడించారు. అలాగే శ్మశాన వాటిక చుట్టూ పెరిగిన ముళ్ళ చెట్లు, కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించవలసిందిగా కోరారు. స్మశాన వాటికలో నీటి సరఫరా, మరుగుదొడ్లకు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. స్పందించిన కమిషనర్ పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఖోఖోలో కాకరవాయి పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పాలేరు నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో తిరుమలాయ-పాలెం మండలంలోని కాకరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఈ నెల 9,10 తేదీల్లో కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో బాలికల ఖోఖో విభాగంలో పాల్గొన్న 9 మంది కాకరవాయి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలవడమే కాకుండా, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రఖ్యాతలు ఇనుమడింప చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.మధుసూదన్ రావు విద్యార్థిను లను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్ లోనూ క్రీడా పోటీల్లోను విజయవంతంగా రాణించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ ఎం.డి. వాజిద్‌కు శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ సాగర్

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** సదాశివపేట 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలుపొందిన ఎం.డి. వాజిద్‌ని హఫీజ్‌పేట్ లో కలసి అభినందనలు తెలిపిన ఆర్ ఆర్ సాయి డెవలపర్స్ అధినేత రవీందర్ సాగర్, ఈ సందర్భంగా రవీందర్ సాగర్ మాట్లాడుతూ.. ఎం.డి. వాజిద్ విజయం సదాశివపేట పట్టణ అభివృద్ధికి నూతన దిశానిర్దేశం అవుతుందని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా, నిబద్ధతతో ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాము. ఆయన విజయం ప్రజా సేవకు శ్రీకారం కావాలని, ప్రతి అడుగు ప్రజల మన్ననలు పొందాలని ఆశిస్తూ భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## విద్యార్థులకి పరీక్షా సామాగ్రి పంపిణీ

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ 72వ జన్మదిన పురస్కరించుకొని నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ డివిజన్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రానున్న రోజుల్లో ఫైనల్ ఎగ్జామ్స్ కి ఉపయోగపడేలా స్టూడెంట్స్ ఎగ్జామ్స్ ప్యాడ్స్ , స్టేషనరీ ఐటమ్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే సాయంత్రం హఫీజ్‌పేట డివిజన్ ప్రజయ్ సిటీలో కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని బి ఆర్ ఎస్ ప్రెసిడెంట్ సంపత్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కాలనీ వాసులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, శేఖర్ గౌడ్, జమీర్ , సలీం, సంతోష్ , శ్రీనివాస్, మహారాజ్, రాజు, నదీమ్, విజయ్, మసూద్, వికాస్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరఫరాను పరిశీలించిన ఏడిఎ సతీష్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** రైతుల అవసరానికి తగినంత యూరియా అందుబాటులో ఉందని, అవసరానికి కావాల్సిన రైతులు ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ అన్నారు. మండలంలోని జక్కేపల్లి సొసైటీలో యూరియా సరఫరా విధానాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మార్కెట్ లో సరిపడా యూరియా నిలువలు ఉన్నాయని ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం గట్టుసింగారం గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి రైతు తాము వేసిన పంటలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించుకోవాలని తద్వారా కొనుగోలు సులభతరం అవుతుందని సూచించారు. అదే విధంగా ఫార్మర్ రిజిస్ట్రీ కూడా 100 శాతం రైతులు పూర్తి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, వంశీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లిలో దారి దోపిడీ

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి పట్టణ శివారులో మంగళవారం సాయంత్రం అందాజ ఐదున్నర గంటలకు ఒక ఓపెన్ లేఔట్ లో ఒంటరిగా ఉన్న జంటని కత్తులు చూపించి బెదిరించి మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారపు చైను స్నాచింగ్ చేసిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం శ్రీకాంత్ గౌడ్, అతని స్నేహితురాలు కలిసి ఇస్నాపూర్ నుంచి వికారాబాద్ వెళ్తున్న క్రమంలో శంకర్ పల్లి పట్టణ శివారులోని ఓడిఎఫ్ రోడ్ లో గల ఓపెన్ లేఅవుట్ లో మూత్ర విసర్జన కోసం ఆగి ఉండగా అంతలోనే నలుగురు దుండగులు నంబర్ ప్లేట్ లేని రెండు ద్విచక్ర వాహనాలపై ముఖానికి మాస్కులు ధరించి వచ్చి ఈ జంటను కత్తులు చూపించు బెదిరించి, మూడు తులాల బంగారు చైన్ స్నాచింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, డి ఐ సమరం రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి విచారణని వేగవంతం చేసినట్లు శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కేసు యొక్క దర్యాప్తుని ప్రత్యేకంగా చేవెళ్ల ఏసిపి కిషన్ పర్యవేక్షిస్తునట్టు తెలిపారు.

